|| ధర్మో రక్షతి రక్షితః ||

# లహరి

( ఆధ్యాత్మిక-సామాజక దినపత్రిక )

ధర్మం | సమాజం | నిజాయితీ వార్తలు

Spot Speed NEWS

తేది: 26 జూన్ 2026, శుక్రవారం | www.tmedia.net.in | పేజీలు: 4 వెల: ₹ 5.00

## శ్రీ మహాలక్ష్మీ దేవి కథ



అనాదికాలంలో దేవతలు, అసురులు అమృతాన్ని పొందేందుకు క్షీరసాగర మథనం చేయాలని నిర్ణయించుకున్నారు. మందర పర్వతాన్ని కవ్వంగా, వాసుకి నాగును తాడుగా ఉపయోగించి సముద్రాన్ని మథించుడం ప్రారంభించారు. ఆ మథనం నుండి ఎన్నో దివ్య రత్నాలు, ఔషధాలు, కామధేనువు, ఐరావతం వంటి అద్భుతాలు వెలువడ్డాయి. చివరగా అపూర్వ సౌందర్యంతో, చేతిలో కమలపుష్పాలు ధరించి, బంగారు కాంతులతో ప్రకాశిస్తూ శ్రీ మహాలక్ష్మీ దేవి ప్రత్యక్షమయ్యారు. ఈ కథ లక్ష్మీదేవి క్షీరసాగర మథనం నుండి అవతరించినట్లు పురాణాల్లో ప్రసిద్ధి చెందింది.

దేవతలు, ఋషులు ఆమెకు పుష్పాభిషేకం చేసి స్తుతించారు. లక్ష్మీదేవి అందరినీ పరిశీలించి, ధర్మాన్ని కాపాడే, సత్యస్వరూపుడైన **శ్రీ మహావిష్ణువు**ను తన భర్తగా ఎన్నుకున్నారు. అప్పటి నుంచి లక్ష్మీనారాయణులు జగత్తుకు శుభం, శాంతి, ఐశ్వర్యాలకు ప్రతీకలుగా ఆరాధించబడుతున్నారు.

ఒకసారి దేవతల రాజు ఇంద్రుడు మహర్షి దుర్వాసుడు ఇచ్చిన పవిత్రమైన పువ్వమాలను అగౌరవపరిచాడు. దీనికి కోపించిన దుర్వాసుడు శాపమిచ్చాడు. ఆ శాపం వల్ల లక్ష్మీదేవి దేవలోకాన్ని విడిచిపెట్టగా, దేవతల ఐశ్వర్యం, శక్తి క్షీణించాయి. ఆ తరువాతే క్షీరసాగర మథనం జరిగి, లక్ష్మీదేవి మళ్లీ ప్రత్యక్షమై దేవతలకు శుభాన్ని ప్రసాదించిందని పురాణాలు చెబుతాయి.

## తెలుగు పంచాంగం

- తేది: 26 జూన్ 2026, శుక్రవారం
- మాసం: జ్యేష్ఠ మాసం
- పక్షం: శుక్ల పక్షం
- తిథి: ద్వాదశి రాత్రి 10:22 వరకు, అనంతరం త్రయోదశి ప్రారంభం.
- నక్షత్రం: విశాఖ సాయంత్రం 7:15 వరకు, అనంతరం అనూరాధ.
- యోగం: సిద్ధ యోగం ఉదయం 11:38 వరకు, తరువాత సాధ్య యోగం.
- కారణం: బవ ఉదయం 9:14 వరకు, తరువాత బాలవ.

### సూర్యోదయం – సూర్యాస్తమయం

- సూర్యోదయం: ఉ. 5:48
- సూర్యాస్తమయం: సా. 6:49

### అశుభ సమయాలు

- రాహుకాలం: ఉ. 10:41 – మ. 12:18
- యమగండం: మ. 3:34 – సా. 5:12
- గులిక కాలం: ఉ. 7:25 – 9:03
- దుర్ముహూర్తం: 8:24 – 9:16, 12:44 – 1:37
- వర్జ్యం: రా. 11:44 – తెల్లవారుజామున 1:32

### శుభ సమయాలు

- బ్రహ్మ ముహూర్తం: ఉ. 4:12 – 5:00
- అమృత కాలం: ఉ. 9:25 – 11:12
- అభిజిత్ ముహూర్తం: మ. 11:52 – 12:44

## పులి – ఎలుక స్నేహం



ఒక దట్టమైన అడవిలో ఒక పెద్ద పులి ఉండేది. అది చాలా బలవంతమైనది. ఒకరోజు వేటాడి అలసిపోయి చెట్టు కింద నిద్రపోయింది.

అప్పుడే ఒక చిన్న ఎలుక ఆడుకుంటూ పులి మీదకు ఎక్కింది. దీంతో పులికి మెలకువ వచ్చింది. కోపంతో ఎలుకను పట్టుకుని, "నిన్ను ఇప్పుడే తినేస్తాను!" అని గద్దించింది.

ఎలుక భయంతో వణుకుతూ, "పులి రాజా ! నన్ను వదిలేయండి. ఒకరోజు నేను కూడా మీకు సహాయం చేస్తాను" అని వేడుకుంది.

పులి నవ్వింది. "నువ్వు నాకా సహాయం చేస్తావా?" అని అన్నప్పటికీ, దయతో ఎలుకను వదిలేసింది.

కొన్ని రోజుల తర్వాత, వేటగాళ్లు అడవిలో ఒక పెద్ద వల వేశారు. ఆ వలలో పులి చిక్కుకుంది. ఎంత ప్రయత్నించినా బయటపడలేక గట్టిగా గద్దించింది.

ఆ శబ్దం విన్న ఎలుక వెంటనే అక్కడికి వచ్చింది. తన పదునైన పళ్లతో వలను కొరికి కొరికి చింపేసింది. కొద్దిసేపటికి పులి స్వేచ్ఛ పొందింది.

పులి ఆనందంగా ఎలుకతో, "చిన్నవాడివని నిన్ను తక్కువ అంచనా వేశాను. ఈరోజు నువ్వు నా ప్రాణం కాపాడావు. నీ ఉపకారం నేను ఎప్పటికీ మర్చిపోను" అని చెప్పింది.

ఎలుక చిరునవ్వుతో, "సాయం చేయడానికి శరీర బలం కాదు, మంచి మనసు ఉంటే చాలు" అని సమాధానమిచ్చింది.

## ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ.11 లక్షల విరాళం



తిరుమల : శ్రీవారి భక్తులకు నిత్యం ఉచితంగా అన్నప్రసాద సేవలను అందిస్తున్న టీటీడీ ఆధ్వర్యంలోని ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్ కు గురువారం రూ.11 లక్షల విరాళం అందింది. బెంగళూరుకు చెందిన హైసిని ప్రైవేట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ విరాళాన్ని అందించింది. ఈ మేరకు విరాళం డీడీని తిరుమల శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో సీహెచ్. వెంకయ్య చౌదరికి సంస్థ ప్రతినిధులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, సంస్థ ప్రతినిధి రాఘవేంద్ర, దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ



తిరుమల వెంకటేశ్వర సన్నిధిలో భక్తుల రద్దీ కొనసాగుతుంది . వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో 31 కంపార్ట్మెంట్లు నిండిపోయాయి . టోకెన్లు లేని భక్తులకు12 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని టీటీడీ అధికారులు వివరించారు. స్వామివారిని బుధవారం 70,139 మంది భక్తులు దర్శించుకోగా 34,940 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల వల్ల హుండీకి రూ. 4.63 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.